# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం ၊ 6 ၊ అక్టోబర్ ၊ 2025 | హైదరాబాద్- ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం | పేజీలు : 5


## జోరుగా కొనసాగుతున్న కోటమైసమ్మ తల్లి జాతర



**కారేపల్లి, అక్టోబర్ 04 (భద్రాద్రి న్యూస్):** ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతర మూడో రోజు శనివారం జోరుగా కొనసాగుతుంది. జాతరకు జన తాకిడి విపరీతంగా పెరిగింది. రాత్రి సమయంలో జాతర చూడటానికి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు వేలాదిగా తరలి వస్తుండడంతో జాతర జనంతో కిక్కిరిసి పోయింది. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ బ్కెరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు రేయింబవళ్లు బందోబస్తు నిర్వహిస్తూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూస్తున్నారు. వాహనాలను కోటమైసమ్మ ఆర్చీ వద్దే నిలిపివేసి ట్రాఫిక్‌ను నియంత్రణలో ఉంచారు. వినోద సాధనాల వైపు ప్రజలు మక్కువ చూపిస్తున్నారు.

# ఆయిల్‌పామ్‌లో అంతర పంటలూ వేసుకోవచ్చు

### – తుమ్మల



**అశ్వారావుపేట/అక్టోబరు 4(భద్రాద్రి న్యూస్):** "దేశంలో నూనె ఉత్పత్తుల కొరత ఉంది. విదేశాల నుంచి ఏటా లక్షన్నర కోట్ల విలువైన నూనెలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇది దేశీయ అవసరాల్లో 70శాతంగా ఉంది. దేశంలో నూనె అవసరాలను ఆయిల్‌పామ్ పంటల సాగు ద్వారా తీర్చవచ్చు" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లిలో టీఎస్ ఆయిల్‌పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలుంటే.. ఇందులో తెలుగు రాష్ట్రాల్లోనే 10లక్షల ఎకరాలు ఉండటం గర్వకారణమన్నారు. వచ్చే మూడేళ్లలో మరో 10 లక్షల ఎకరాల్లో ఈ తోటలను విస్తరించి దేశంలోనే నెం.1 స్థాయికి చేరాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో ఉత్పత్తి అవుతున్న నూనె దేశీయ అవసరాల్లో 30శాతంగానే ఉందని 70% నూనె ఉత్పత్తులు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దేశీయ నూనె అవసరాలను తీర్చేందుకు ఆయిల్‌పామ్ తోటల విస్తరణ ఒక్కటే మార్గమని, అందులో భాగంగానే తెలంగాణలోని 31 జిల్లాల్లో తోటలను విస్తరించేందుకు కేంద్రం అనుమతులు పొందామని పేర్కొన్నారు. రైతులు ఆయిల్‌పామ్ తోటలతో పాటు వక్క, జాజి, ఆవకాడ, మెకాడమియా లాంటి అంతర పంటలు, ఇతర ఉద్యాన పంటలను వేసుకోవడం ద్వారా అత్యధిక అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ఆయన వివరించారు. అనంతరం టీఎస్ ఆయిల్ పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా దమ్మపేటకు చెందిన ఆలపాటి రామచంద్ర ప్రసాద్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

## మార్వాడీలకు అండగా ఉంటాం: కిషన్‌రెడ్డి

### – గవర్నర్‌తో కలిసి గోశాల, వెటర్నరీ ఆస్పత్రి ప్రారంభం



**తిరుమలగిరి, అక్టోబరు 4 (భద్రాద్రి న్యూస్):** హైదరాబాద్‌లో కొంతమంది పనికట్టుకుని మార్వాడీ గోబ్యాక్ అంటూ గొడవలు చేయడం మంచి పద్ధతి కాదని, మార్వాడీలకు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బొల్లారం తుర్కపల్లిలోని కంటోన్మెంట్ బోర్డు స్థలంలో గురు గౌతమ్‌ముని జైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోశాల, వెటర్నరీ ఆస్పత్రిని శనివారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.

## క్షేత్రస్థాయి సర్వే తర్వాతే అభ్యర్థుల ఎంపిక

### – స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్టోబరు 4 (భద్రాద్రి న్యూస్):** ప్రతి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించిన తర్వాతే స్థానిక సంస్థల అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలతో ఆయన సమావేశమై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికపై ఎమ్మెల్యేలు, ఇంచార్జిల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, తుది నిర్ణయం మాత్రం పార్టీ అధిష్టానం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## లొంగిపోతే రెడ్‌కార్పెట్.. లేదంటే ఎన్‌కౌంటరే

### – మావోయిస్టులతో చర్చలుండవు
### – ఛత్తీసగఢ్ పర్యటనలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా



**చర్ల, అక్టోబరు 4 (భద్రాద్రి న్యూస్):** మావోయిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగిపోవాలని.. తుపాకీ వీడితే రెడ్ కార్పెట్ వేస్తామని, లేదంటే ఎన్‌కౌంటర్లు తప్పవని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఛత్తీసగఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో బస్తర్ దసరా లోకోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన ఓ సమావేశంలో అమిత్‌షా మాట్లాడారు. మావోయిస్టులు శాంతి చర్చలు అంటూ లేఖలు విడుదల చేస్తున్నారని.. ఇంకా మాట్లాడేందుకు ఏముందని ప్రశ్నించారు. జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. 2026 లక్ష్యంగా బలగాలు కదులుతున్నాయని వచ్చే మార్చి 31నాటికి దేశంలో మావోయిస్టులు అనేవారు ఉండరన్నారు. ఇంకా బస్తర్‌లో శాంతికి విఘాతం కలిగిస్తే భద్రతాదళాలు ఆయుధాలతో సమాధానం ఇస్తాయని హెచ్చరించారు. దంతేశ్వరి మాతకు కూడా మొక్కుకున్నానని, మావోయిస్టుల నుంచి బస్తర్‌ను విముక్తి చేసేందుకు బలగాలకు బలం చేకూర్చాలని కోరుకున్నానని తెలిపారు. కొంత కాలంగా ఢిల్లీలో చాలామంది నక్సలిజం పుట్టుక అభివృద్ధి కోసమేనని తప్పుడు ప్రచారం చేశారని, బస్తర్ మొత్తం అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. నేడు బస్తర్‌లో రోడ్లు, మొబైల్ టవర్లు, విద్య, వైద్యం కల్పించడంతోపాటు పేదలకు రూ.25 లక్షల వరకు బీమా, 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఛత్తీసగఢ్ అభివృద్ధికి మోదీ ప్రభు త్వం గత పదేళ్లలో రూ.4 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, వచ్చే మార్చి 31 తరువాత ఈ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఇక్కడ జరిగే దసరా పండుగ దేశంలో 75 రోజులు జరిగే అతిపెద్ద పండుగని అమిత్‌షా కొనియాడారు.

# ఎస్సీ లకు.. మొండి చెయ్యేనా




- జిల్లా మొత్తమ్ లో ఒకటే సీటు
- ఎంపీపీ ల లో ఒకటి కూడా లేదు
- రిజర్వేషన్ ల గందరగోళంతో రొడ్డక్క నున్న దళిత సంఘాలు
- 9 ప్రకటన తర్వాత కార్యాచరణ కు రెడీ
- గిరిజన ప్రాంతాల్లో జనరల్ కు కేటాయింపు లేంటి
- స్థానిక ఎన్నికల్లో కలవరపాటు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4( భద్రాద్రి న్యూస్):** స్థానిక ఎన్నికల రిజర్వేషన్ లు కులాల మధ్య సిచ్చు పెట్టేస్తుంది... కాంగ్రెస్ సర్కార్ అధికారం లోకి వచ్చి ఏదో చేసేస్తుంది అనుకుంటే బీసీ రిజర్వేషన్ ల పేరుతొ గ్రామాల్లో కలహాలు మరింత పెరిగేయి... బీ సీ లకు పెద్ద పీట వేయాలని చూసిన కాంగ్రెస్ దళితుల కు స్థానం లేకుండా చేసింది... ఎంతో కాలం గా ఎస్సీ వర్గీ కరణ కోసం పోరాడి సాధించుకున్న కులానికి స్థానిక ఎన్నికల్లో చుక్కలు చూపెట్టింది... మొండి చెయ్యి చూపించింది

## జిల్లా లో ఒక్కటే స్థానం

స్థానిక ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గా 22 మండలాల్లో ఒకే ఒక్క జడ్పీ స్థానం కేటాయించి మమ అనిపించింది.. బీసీ లకు ఓసీ లకు. ఎస్ టీ లకు వారి రిజర్వేషన్ లను బట్టి సీట్లు ఇచ్చి దళితులకు మాత్రం ఒక సీటు అదీ చుంచు పల్లి మండలం కేటాయంచారు. జిల్లా లో మణుగూరు, లక్ష్మీదేవిపల్లి,టేకులపల్లి, ఎల్లందు, అశ్వాపురం, సుజాతానగర్ మండలాల్లో దళితులు ఉన్న కనీసం ఎంపీటీసీ,సర్పంచ్, జడ్పీటీసీ స్థానాలు కేటాయించక పోవడం పై జిల్లా లో దళిత సంఘాలు గుర్రు గా వున్నాయి.ఈనెల 9వ తేదీన ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వచ్చాక దళిత సంఘాలు రోడ్డుకే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రభుత్వం దళితులపై కక్ష సాధించిందని అందువల్లనే రిజర్వేషన్లు ఎస్సీలకు మొండి చెయ్యి చూపించిందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## గిరిజన ప్రాంతాల్లో జనరల్ పైన

అసలే ఇది గిరిజన జిల్లా ఈ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉండే మండలాల్లో జనరల్ అభ్యర్థులకు రిజర్వ్ చేయడంపై కాంగ్రెస్ కూడా తేటతెల్ల మవుతుంది. అధికార పార్టీకి గ్రామస్థాయిలో దేవర వ్యతిరేకత ఉండటంతో రిజర్వేషన్లను తారుమారు చేసినట్లు పార్టీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. గుండాల,ఆళ్లపల్లి,దుమ్ముగూడెం నందు మండలంలో ఎక్కువగా గిరిజనులు ఉంటే అక్కడ స్థానాలు బీసీ జనరల్ కు కేటాయించడంతో గిరిజనులు వ్యక్తం చేస్తున్నారు.ఎవరు ఉండే ప్రాంతాల్లో వారికి కేటాయిస్తే జయాప జయాలు అధికార పార్టీకి దూరం అవుతాయని రిజర్వేషన్ లు తారుమారు చేసినట్లు చర్చ జరుగుతోంది.

### ధర్నా చేస్తాం... గుండా రమేష్




దళితులను తక్కువ చేసి రిజర్వేషన్లలో తేడా చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అధికారం ఉందని దళితులను చిన్నచూపు చూస్తే దళితుల సత్తా చూపెడతాం 9 తర్వాత కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం.

# దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళి

- రాంరెడ్డి దామోదర్ రెడ్డి లేనిది తెలంగాణ రాష్ట్ర పార్టీకి తీరని అన్యాయం
- నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**కామేపల్లి,అక్టోబర్ 4 (భద్రాద్రిన్యూస్):** మాజీ మంత్రివర్యులు, సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలతో కామేపల్లి మండల మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం నాడు ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 1వ తారీఖున మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేతను కడసారి చూపుతో చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి లేకపోవడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని అన్యాయం జరిగిందని. ముఖ్యంగా మా కామేపల్లి మండల ప్రజలందరకు,వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన మిగిల్చిందని,మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాంరెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని,వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,తోటకూరి శివయ్య బానోతు నరసింహ నాయక్,మేకల మల్లికార్జునరావు. శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను,భూక్య నాగేంద్రబాబు,రాంబాబు ప్రసాదు. ప్రతాప్,జలగం వెంకన్న తదితరులు ఉన్నారు.



# అమెరికాలో దుండగుల కాల్పుల్లో..హైదరాబాద్ యువకుడి మృతి




**హైదరాబాద్, అక్టోబరు 4 :** అమెరికాలో ఎంఎస్ పూర్తిచేసి.. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న హైదరాబాద్‌కు చెందిన యువకుడు అక్కడ దుండగుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అతను ఉన్నతస్థాయికి వెళతాడని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ తల్లి.. తన కుమారుడు దుండగుల తూటాలకు బలైపోయాడని తెలిసి తల్లడిల్లిపోతోంది. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్-2కు చెందిన పోలే చంద్రశేఖర్ (27) కొత్తపేట పాణినీయా డెంటల్ కళాశాలలో బీడీఎస్ పూర్తి చేశాడు. ఎంఎస్ చేసేందుకు 2023లో అమెరికాలోని డల్లాసకు వెళ్లాడు. ఆరు నెలల క్రితం అతని చదువు పూర్తయింది. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నాడు. కొంతకాలంగా అక్కడ ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పార్ట్-టైం ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌పై దాడి చేసి.. విధుల్లో ఉన్న చంద్రశేఖర్‌ను కాల్చి చంపారు. అతని స్నేహితులు శనివారం ఉదయం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. చంద్రశేఖర్ మరణవార్త విని తల్లి సునీత, ఇద్దరు సోదరులు శోకసంద్రంలో మునిగిపోయారు. అతని తండ్రి జగన్ మోహన్ నాలుగేళ్ల కిత్రం మృతిచెందారు. అమెరికాలో దుండుగల కాల్పుల్లో చంద్రశేఖర్ మృతిచెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అతని భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని 'ఎక్స్' వేదికగా తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక నాయకులు పరామర్శించారు. బంగారు భవిష్యత్తు ఉన్న చంద్రశేఖర్ మృతి కలచివేస్తోందని, అమెరికాలోని గన్ కల్చర్ తరచూ భారతీయులను బలి తీసుకుంటోందని మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తల్లి సునీత, సోదరుడు రాజ్ కిరణ్‌లతో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని హైదరాబాద్ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలను ప్రారంభించినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి
- 5న ఖమ్మంలో జరిగే ఆహ్వానసంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 (భద్రాద్రి న్యూస్) :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిస్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- తెలంగాణ కార్యానిర్వక అధ్యక్షులుగా చొప్పదండి జనార్దన్





**మంచిర్యాల ,అక్టోబర్ 4 (భద్రాద్రి న్యూస్):** మంచిర్యాల జిల్లాలో శనివారం జరిగిన సమావేశంలో మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుని, నియామక పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా చొప్పదండి జనార్దన్ %-% ఉత్తర తెలంగాణ కార్యనిర్వాహక అధ్యక్షులు, కాగితం శ్రీనివాస్-మంచిర్యాల జిల్లా కార్యదర్శి, రత్నం శంకర్ - జిల్లా ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. నియామక పత్రాలు అందుకున్న సభ్యులు మీడియా అకాడమీ బలోపేతానికి కృషి చేస్తామని, కమిటీలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మీడియా అకాడమీ ఫెడరేషన్ వ్యవస్థాపకులు ఈసంపల్లి వేణు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి నరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం. నారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు, బి. రాజ్‌కుమార్ జిల్లా అధ్యక్షులు, చిప్పకుర్తి ఐలయ్య జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జిల్లా నాయకులు

- చందబోయిన గాంధీ కుటుంబాన్ని ఆదుకోవాలి...
- ఆర్థిక సాయం అందించిన గుండా ఉపేందర్ రెడ్డి.



**కూసుమంచి, అక్టోబర్ 4 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మిషన్ భగీరథ లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న చందనబోయిన గాంధీ, సంబంధిత యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం జరిగిన విషయం తెలిసినదే. శనివారం వారి కుటుంబాన్ని కూసుమంచి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి తో కలిసి పార్టీ నాయకులు పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆత్మహత్య కేవలం మిషన్ భగీరథ యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన వారి కుటుంబం అప్పుల ఊబిలో కూరకపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడటం వల్లన ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని కల్పించ వలసిందిగా ప్రార్థించి 2000 రూపాయల ఆర్థిక సాయం అందించినారు చందనబోయిన గాంధీ కుటుంబానికి ప్రభుత్వం సంబంధిత యాజమాన్యం ద్వారా ఐదు లక్షల రూపాయల పరిహారం ఇప్పించడం తో పాటు ప్రభుత్వం కూడా ఐదు లక్షల రూపాయల పరిహారమును ఆ కుటుంబానికి అందివ్వాలని, అదేవిధంగా కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ఇంటికి పెద్దదిక్కు కోల్పోయి రోడ్డున పడిన కుటుంబాన్ని ప్రభుత్వము త్వరగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము . ఇట్టి విషయంపై అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ ని కలిసి పరిహారం మరియు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగము త్వరగా ఇప్పించవలసింది గా కోరుతాము అని తెలియచేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు హటియా నాయక్, బెల్లం మురళీ, దాసరి వెంకటేశ్వర్లు ,కొత్త శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్ నాయుడు,కోర్లట్ల వీరన్న, మహేంద్ర నాయక్, మంద చంద్రశేఖర్ గౌడ్ , బద్దం వెంకట్ రెడ్డి, మట్టే రాములు, దామళ్ల ప్రభాకర్,శంకర్ నాయక్, కోడి వెంకన్న, కోడి భద్రయ్య, బానోత్ కృష్ణా, శ్రీ క్రిష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు గోవిందును పరామర్శించిన మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎమ్ అరుణ్



**ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 4( భద్రాద్రి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని టి ఆర్ ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు ను మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్, హైకోర్టు అద్వకేట్ నాళ్ళ భానుచందర్ లు శనివారం పరామర్శించారు. ఇటీవల రెండు సాహితీ కార్యక్రమాలలో పాల్గొని అదే రోజు రాత్రి ఖమ్మం నుంచి తన సొంత ఊరు పాలడుగు వెళ్తున్నప్పుడు వైరా రహదారి పల్లిపాడు మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందరావు చేతికి ,కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి . తలకు హెల్మెట్ ఉండడంతో తలకు ఎలాంటి గాయాలు కాలేదు. తీవ్ర గాయాలతో ఉన్న మోదుగు గోవిందను 108 లో హుటాహుటిన ఖమ్మంలోని హాస్పిటల్ కు తీసుకువెళ్లగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అంతర్జాతీయ ఆంగ్ల నిపుణులు , మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్, హైకోర్టు న్యాయవాది నాళ్ళ భానుచందర్ లు హాస్పిటల్ కు వెళ్లి చికిత్స జరుగుతున్న పద్ధతిని వైద్యులతో చర్చించారు. నిరుపేద కళాకారుడు మోదుగు గోవిందరావు కు ఆర్థికంగా దాతలు ఆదుకుని సహకరించాలని 9398140994 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే చేసి దాతలు ఆర్థికంగా గోవిందును ఆదుకోవాలని కోరారు.

# త్రివేణిలో అండర్ 15 రాష్ట్రస్థాయి చెస్ పోటీలు







**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తారీఖున ఉదయం 10 గంటలకు త్రివేణి స్కూల్ నందు ప్రారంభ మైన ఉమ్మడి ఖమ్మం జిల్లా చెస్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజేతలు.హాస్టల్ లో అండర్ 15 బాలికలు పి. రీతు శ్రీ ఖమ్మం ఎన్. భావజ్ఞా కల్లూరు.జే. శ్రీకళ నేలకొండపల్లి గురుకుల స్కూల్జి. హర్షిత ములకలపల్లి గురుకుల స్కూల్ బాలుర విజేతలు. వి .అక్షజ్, అనీష్ సూర్య,మోక్షిత్ ఆయుష్మాన్ బ్లూమింగ్ మైండ్ స్కూల్,హరిహత్ సెడార్ వ్యాలీ స్కూల్. స్పెషల్ ప్రైసెస్, ఈశ్వర్,డి హ్యూమన్ ,సిహెచ్ గౌతమ్ కృష్ణ,ఏ. శ్రీరామ్, శివ నాగసాయి, కేతన్. ఈ పోటీలకి ముఖ్యఅతిథిగా డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి చెస్ అసోసియేషన్ సెక్రటరీ గోపికృష్ణ జోష్న సి ఆర్ ఓ మురళీకృష,ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు.

# పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఊరేగింపు ఉత్సవాల్లో ధర్మకర్తలపై తోపులాట

- విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పై దాడి చేసిన స్థానికులు
- నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపించిన పోలీసులు

**పాల్వంచ ,అక్టోబర్ 4( భద్రాద్రి న్యూస్):**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో అమ్మవారి ఉత్సవంలో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయ ధర్మకర్త సభ్యులకు మరియు స్థానిక జగన్నాధపురం, కేశవాపురం గ్రామస్తుల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాట ముదిరి గొడవకు కారణం అవుతున్న సమయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అది గమనించి అటు ఆలయ కమిటీ వారిని ఇటు గ్రామస్తులను శాంతింప చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పై స్థానికులు దాడి చేయడం గమనార్హం. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగినది. అనంతరం విచారణ చేపట్టి కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్ కు తలారించడం జరిగింది. ఈ విషయంపై పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ వివరణ కోరగా కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు అడపా నాగేంద్రబాబు రిమాండ్ ను తరలించడం జరిగినది తెలియజేశారు.

# ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

- కోలాహలంగా శోభాయాత్ర
- మండల కేంద్రమైన కామేపల్లిలోని ఎంపీ సెంటర్లో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలు



**కామేపల్లి,అక్టోబర్4(భద్రాద్రి న్యూస్):** కామేపల్లి మండల కేంద్రంలో శనివారం పూర్ణాహుతితో ముగిశాయి గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న దుర్గాదేవి వివిధ దేవత రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది ప్రతిరోజు భక్తుల విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు అదేవిధంగా



మండపాల్లో నిత్యం హోమాలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శనివారం ప్రముఖ వేద పండితుడు మహంకాళి రాజశేఖర్ శర్మ నేతృత్వంలో కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహంకాళి రామ నర్సయ్య గుప్త వినయ్ కుమార్. పూజల రామకృష్ణ. హనుమంతరావు.కోటగిరి రాము.గాదె సత్యనారాయణ. జక్కుల మనోజ్ స్వర్ణ కుమార్ సాయి. సతీష్. మంజునాథ్. గోవర్ధన్.సుమంత్.నరేష్. రామకృష్ణ.సాగర్.సన్నీ భవాని మాలాధారులు గ్రామస్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు అనంతరం భక్తులచే ఇటీవల డాక్టరేట్ పొందిన పూజల శివకృష్ణను ఘనంగా సన్మానించి సత్కరించారు. తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా తిరుమల ఫౌండేషన్

- దిండిగాల రాజేందర్

**కామేపల్లి,అక్టోబర్ 4(భద్రాద్రి న్యూస్) :** తిరుమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరూ పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందజేసి అండగా నిలబడడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్ అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన తిరుమల ఫౌండేషన్ అధినేత చల్లా తిరుమల్ రావు తన సంస్థ తరపున ఇల్లందు పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని బత్తుల సాద్విక కు రాజేందర్ చేతుల మీదుగా ల్యాప్టాప్ ను శనివారం అందజేశారు.అనంతరం ముచ్చర్లకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రేగళ్ల సందీప్ కు కూడా ల్యాప్టాప్ ను అందజేశారు.పేద విద్యార్థులకు చేయూతను అందించడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత చల్లా తిరుమలరావు,ప్రతినిధులు నాగరాజు, సాయికుమార్, శ్రీనివాస్.తదితరులు ఆ సమస్త ఫౌండేషన్ చైర్మన్ కు గ్రామ ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద





విద్యార్థులను ఆదుకోవాలని అదేవిధంగా గ్రామాలలో అనాధ విద్యార్థులను గుర్తించి అందరికీ చేయూతని ఇచ్చి ఆదుకోవాలని గ్రామ ప్రజలు వివిధ కుల సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళి

- నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4(భద్రాద్రి న్యూస్):-**

మాజీ మంత్రి, సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాంరెడ్డి దామోదర రెడ్డి పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం ఘనం గా నివాళులర్పించారు. ఈనెల 1వ తారీఖున మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేత ను కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రునివాళు లు అర్పించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను, భూక్య నాగేంద్రబాబు, రాంబాబు ప్రసాదు నాగేంద్రబాబు ప్రతాప్, జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.